క్లుప్తంగా

బ్యూటీ థెరపిస్ట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

భీమునిపట్నం: భీమిలిలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నికల్ కళాశాలలో త్వరలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కిల్ హబ్ ఇన్‌చార్జి అన్నపూర్ణ సోమవారం తెలిపారు. 8వ తరగతి ఆ పైన చదివిన యువతులు అర్హులని పేర్కొన్నారు. మూడు నెలలపాటు కోర్సులో శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల వారు 9014758949లో సంప్రదించాలని కోరారు.

నవరాత్రి ఉత్సవాలకు రాట


గాంధీబొమ్మ వీధిలో ఉత్సవరాట వేస్తున్న భక్తులు

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు గాంధీ బొమ్మ వీధిలో విజయదశమి నుంచి నిర్వహించే నవరాత్రి ఉత్సవాల కోసం సోమవారం ముహూర్తపు రాట వేశారు. కార్యక్రమంలో 1, 2 వార్డు సచివాలయాల కన్వీనర్ జగుపల్లి ప్రసాద్, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై వర్క్‌షాప్

తగరపువలస : చెరకుపల్లి అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఫైనాన్షియల్ ప్లానింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎస్ఎస్ స్కీములు, స్కీమ్ రెగ్యులేషన్లపై పీఎం పూర్ణిమ, మధుసూదనరావు విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రిన్సిపాల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఆకుల చంద్రశేఖర్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి యు.రాము, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


బుత్తల లావణ్య

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కె.నగరపాలెం పరిధి గంగడపాలెంలో నివసిస్తున్న బుత్తల లావణ్య అదృశ్యమైనట్లు ఆమె తల్లి బుత్తల రమణమ్మ భీమిలి పోలీస్ స్టేషన్‌లో సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం బయటకు వెళ్లిన లావణ్య సాయంత్రం వరకు రాకపోవడంతో పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదేని, అందుకే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి


జగన్ మోహన్ (ఫైల్)

పీఎం పాలెం: క్రికెట్ స్టేడియం ఎదురుగా జాతీయ రహదారిపై కారు ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని చినవాల్తేరు పీతలవారి వీధిలో నివసిస్తున్న డి.నరసింగరావు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి. ఆయనకు శరత్ చంద్ర, జగన్ మోహన్ (32) సంతానం. అవివాహితుడైన జగన్ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అడవివరం ప్రాంతానికి చెందిన స్నేహితుడు బోడ ఉదయ్‌కుమార్‌తో కలిసి మధురవాడలోని మరో స్నేహితుడిని కలిసేందుకు ఆదివారం మధ్యాహ్నం వెళ్తుండగా క్రికెట్ స్టేడియం ఎదురుగా జాతీయ రహదారిపై కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉదయ్ ఘటనా స్థలిలోనే ప్రాణాలు విడిచాడు. తీవ్ర గాయాలపాలైన జగన్‌ను పోలీసులు చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడని సీఐ తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సోమరాజు తెలిపారు.

'సురక్ష' సేవలతో అందరికీ మేలు


దాకమర్రిలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు


వైద్య సేవలు అందిస్తున్న భీమిలి సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికుమార్


దాకమర్రిలో పోషకాహార ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, వైద్యులు

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి పంచాయతీలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 862 మందికి వైద్య పరీక్షలు, వెయ్యి మందికి పైగా రక్తపోటు, మధుమేహం, డెంగీ, రక్తహీనత తదితర పరీక్షలు జరిపారు. వారిలో 52 మందిని మెరుగైన చికిత్స కోసం నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫారసు చేశారు. తాళ్లవలస పీహెచ్‌సీ, భీమిలి సీహెచ్‌సీతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులు ఎం.ఫణికుమార్, ఏటీ మల్లికార్జునరావు, శోభారాణి, దుర్గా కల్యాణి, రవీంద్ర నాయక్, అనంత్, వర్ష, గీతాంజలి తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు, సర్పంచ్ చెల్లూరి పైడప్పుడు, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్‌బాబు, ఐసీడీఎస్ పీవో శ్రీదేవి తదితరులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, పంచాయతీ విస్తరణ అధికారి జి.అప్పలరాజు, ఆరోగ్య విస్తరణ అధికారి రాజ్‌కుమార్, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, బోని శ్రీను, చెల్లూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 640 మందికి పరీక్షలు

ఆనందపురం : మండలంలోని గండిగుండంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 640 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ వైద్య సేవలు స్థానికంగానే అందాలనే తలంపుతో జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇక నుంచి ప్రతి ఆరు నెలలకోసారి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా రోగులను తనిఖీ చేసి మందులు అందజేశారు. పలువురికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి పెద్దాస్పత్రులకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సత్య పద్మ, వైద్యుడు గంగునాయుడు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాంబాబు


గండిగుండంలో స్టాల్ పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

పేదలకు సంపూర్ణ ఆరోగ్యం

పద్మనాభం: పేదలకు సంపూర్ణ ఆరోగ్యం కల్పించేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష తీసుకొచ్చారని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. మండలంలోని అనంతవరంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పని చేసిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఏర్పాటు ఏసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, గేదెల చంద్రరావు, ఉప సర్పంచ్ కిలపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

గంధం వస్త్ర అలంకరణలో కొత్తమ్మతల్లి


గంధం వస్త్ర అలంకరణలో అమ్మవారు

తగరపువలస: జీవీఎంసీ 1వ వార్డు సంతపేట, కొత్తపేట గ్రామదేవత కొత్తమ్మతల్లిని సోమవారం రాత్రి గంధం వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు గాయిత్రీదేవిగా మంగళవారం దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సంతపేట రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణను భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వరరావు పూర్తి చేశారు. ఈ అలంకరణకు విజయవాడకు చెందిన చల్లా హేమంత్‌రెడ్డి సహాయ సహకారాలు అందించారు.

నేడు మరిడమ్మ పండగ

భీమునిపట్నం: భీమిలిలో మరిడమ్మ వారాల పండగ మంగళవారం నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

షూటింగ్ బాల్ క్రీడాకారులకు అభినందనలు


రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు వెళ్తున్న విద్యార్థులతో వెంకటరావు

తగరపువలస: ఈ నెల 18 నుంచి రెండు రోజుల పాటు చిత్తూరు జిల్లా పీలేరులో జరిగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు సోమవారం బయలుదేరి వెళ్లారు. వీరిని షూటింగ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇల్లపు వెంకటరావు అభినందించారు. జిల్లాలో నైపుణ్యం కలిగిన షూటింగ్‌బాల్ క్రీడాకారులు ఎంతోమంది ఉన్నప్పటికీ మీకు ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చిందని కొనియాడారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని జిల్లాకు, అసోసియేషన్‌కు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని కోరారు. క్రీడాకారులకు జిల్లా కార్యదర్శి ముద్దాడ కిషోర్‌కుమార్, కో ఆర్డినేటర్ భానోజీరావు, కోశాధికారి కాశీ విశ్వనాథ్, బత్తుల సత్యం తదితరులు వీడ్కోలు పలికారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


నృత్య ప్రదర్శనలో కళాకారులు

కొమ్మాది: తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల నేపథ్యంలో రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సరస్వతి నృత్య కళామందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం శ్రీమన్నారాయణ అన్నమయ్య సాంస్కృతిక సేవా సంస్థ సభ్యులు ఆలపించిన అన్నమయ్య కీర్తనలు, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

టెక్నాలజీలో మార్పులు అందిపుచ్చుకోవాలి

యూజీసీ మాజీ చైర్మన్ వేదప్రకాశ్


జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభిస్తున్న వేద ప్రకాశ్, తదితరులు

మధురవాడ: ఆధునిక ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులను అధ్యాపకులు అందిపుచ్చుకుని వాటికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని యూజీసీ మాజీ చైర్మన్ ఆచార్య వేదప్రకాశ్ సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు తీసుకోవాల్సిన చర్యలు, వాటి ఫలితాలపై గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో యూనివర్సిటీలు మనుగడ సాధిస్తాయన్నారు. అలాంటి వర్సిటీలు ప్రైవేటు కంపెనీల సహాయంతో రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు పలురంగాల్లో శిక్షణ అందించి మల్టిపుల్ డిగ్రీలు అందించేలా సంస్కరణలు తీసుకురావాల్సి ఉందన్నారు. సామాజిక సమస్యలను యూనివర్సిటీలు పాఠ్యాంశాలుగా చేర్చి వాటి పరిష్కారానికి అవసరమైన ఆవిష్కరణలు చేసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో జీవీపీ అధ్యక్షుడు పీఎస్ రావు, కార్యదర్శి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

బోనిలో మెగా పశు వైద్య శిబిరం నేడు

ఆనందపురం : మండలంలోని బోని గ్రామంలో మంగళవారం శ్రీ వేంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పశు వైద్యాధికారి లీలారాణి తెలిపారు. పశుధాన్ జాగృతి అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువులకు పరీక్షలు చేసి చికిత్స చేయడంతోపాటు మందగుడి, కణితులు తొలగించడం కోసం ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని లీలారాణి తెలిపారు.

బాల్య వివాహాలు అరికడదాం

గ్రామాల్లో విస్తృతంగా ర్యాలీలు


దాకమర్రిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ దంతులూరి వాసురాజు తదితరులు


రేఖవానిపాలెంలో ర్యాలీలో డ్వాక్రా ప్రతినిధులు

తగరపువలస: బాల్య వివాహాలు అరికట్టి బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ దంతులూరి వాసురాజు కోరారు. సోమవారం భీమిలి మండలం దాకమర్రి పంచాయతీలో మెప్మా ఏపీఎం రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వైద్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు విపులంగా వివరించారు. మా పిల్లలకు బాల్య వివాహాలు చేయము అంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లూరి పైడప్పుడు, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, పంచాయతీ విస్తరణ అధికారి జి.అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి రఘునాథ్, అప్పలనాయుడు, పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. రేఖవానిపాలెం పంచాయతీలో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, తాళ్లవలస పంచాయతీలో సర్పంచ్ బోని జగ్గమ్మ, టి.నగరపాలెం పంచాయతీలో సర్పంచ్ పొట్నూరు ఛాయాగౌతమి, ఎంపీటీసీ సభ్యురాలు పల్లా నీలిమ, మూలకుద్దు పంచాయతీలో ఇన్‌చార్జి సర్పంచ్ కొయ్య రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు ర్యాలీలు నిర్వహించి బాల్య వివాహాలను అరికట్టడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

పద్మనాభం: బాల్య వివాహ రహిత భారతదేశం కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులు కృషి చేయాలని ఇందిర క్రాంతి పథం డీపీఎం వైదేహి సూచించారు. ఇందిర క్రాంతి పథం కార్యాలయంలో సోమవారం గ్రామైక్య సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు 18, మగపిల్లకు 21 ఏళ్లు నిండిన తర్వాత వివాహాలు చేయాలని సూచించారు. ముందుగా వివాహాలు చేస్తే చదువు మధ్యలో ఆగిపోతుందని, ప్రభుత్వ పథకాలకు దూరమవుతారని, ఎనీమియాకు గురవుతారని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల సమావేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వీవో తీర్మానం చేయాలని సూచించారు. యుక్త వయస్సు వచ్చిన తర్వాతే పిల్లలకు వివాహాలు చేస్తామని గ్రామైక్య సంఘం సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాల్య వివాహ రహిత భారతదేశం సాధన కోసం ర్యాలీ నిర్వహించారు.


తాళ్లవలసలో ప్రతిజ్ఞ చేస్తున్న డ్వాక్రా మహిళలు


మూలకుద్దులో ర్యాలీలో డ్వాక్రా మహిళలు


పద్మనాభంలో ర్యాలీలో గ్రామైక్య సంఘ సభ్యులు

రక్షణ గోడ నిర్మించాలని వినతి

మధురవాడ: జీవీఎంసీ 7వ వార్డు భరత్‌నగర్ కాలనీలోని పార్కు చుట్టూ రక్షణ గోడ నిర్మించి, జిమ్ పరికరాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని చంద్రంపాలెం భరత్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. సోమవారం మధురవాడ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో సూపరింటెండెంట్ అప్పలరాజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది జంక్షన్ వైఎస్సార్ విగ్రహం వద్ద అనధికారకంగా ఏర్పాటు చేసిన బిస్మిల్లా బిర్యానీ పాయింట్ తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని శ్రీ వరసిద్ధి వినాయక, అయ్యప్ప కుమార స్వామి దేవాలయం ప్రతినిధి జి.మాధవరావు కోరారు. జీవీఎంసీ 8వ వార్డు అయోధ్యనగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలకు లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పి.వెంకటరమణ తదితరులు వాపోయారు. వీటిపై అప్పలరాజు స్పందిస్తూ సమస్యలు జోనల్ కమిషనర్ ద్వారా ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

'స్పందన'కు 3 వినతులు

భీమునిపట్నం: స్థానిక జోనల్ కార్యాలయంలో ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రెండు, పట్టణ ప్రణాళిక విభాగానికి ఒక వినతి వచ్చింది. వీటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఇన్‌చార్జి కమిషనర్ తెలిపారు.

సీఎం జగన్‌కు ఘన స్వాగతం


మధురవాడ ఐటీ సెజ్‌లో ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి సోమవారం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆత్మీయ స్వాగతం పలికారు. - తగరపువలస

వైభవంగా కుంకుమ పూజలు

తగరపువలస: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పలుచోట్ల మండపాలు, ఆలయాల వద్ద భక్తులు తమకు ఇష్టమైన అమ్మవారి పేర్లతో పూజలు చేశారు. కుంకుమ పూజలు నిర్వహించారు. ఆంధ్రా బ్యాంకు వద్ద మండపంలో ఎనిమిదేళ్ల లోపు చిన్నారులను అర్చకుడు సోమయాజుల కల్యాణచక్రవర్తి శర్మ బాల త్రిపుర సుందరీ దేవిలా అలంకరించి లక్ష్మీగణపతి, రుద్ర, బాలా మూలమంత్ర, నవదుర్గ, నవగ్రహ హోమాలు, తీర్థ ప్రసాద వితరణ చేశారు. భీమిలి మండలం తాటితూరులో శాలివాహన యువజన సేవా సంఘం నిర్వహిస్తున్న సరస్వతీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండపం ముందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాకమర్రి పంచాయతీలో ఏర్పాటు చేసిన అమ్మవారి భారీ విగ్రహానికి భక్తుల పూజలు చేశారు.


తాటితూరులో సరస్వతి దేవి విగ్రహం


చిన్నారులకు ప్రసాదం అందిస్తున్న అర్చకుడు

మధురవాడ : రేవళ్లపాలెం శ్రీ భూలోక అమ్మవారి ఆలయం, చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయాల్లో పంచామృత సుగంధ అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. గాయత్రి మాతకు కుంకుమ పూజలు చేశారు. రేవళ్లపాలెంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏపీ నగరాలు కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రాసి శ్యామల, సూరి అప్పారావు ప్రత్యేక పూజలు చేశారు.

- చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో శివునికి రుద్రాభిషేకం, హోమం, అమ్మవారికి హోమం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పీవీజీ అప్పారావు, పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం: స్థానిక పెద్దబజారు పాత బస్టాండ్ వద్ద శ్రీనూకాంబిక ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దుర్గమ్మ ప్రతిమ ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద అమ్మవారి ప్రతిమ ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఊరిలోని దుర్గమ్మ ఆలయల్లో కూడా ఘనంగా పూజలు చేశారు.


భీమిలి రోడ్డు మండపంలో కొలువుదీరిన దేవతా మూర్తులు


భీమిలిలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ


గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

O.S.No. 107 / 2023

BETWEEN:

Reddy Lakshmi .... Plaintiff

AND:

1) Giduthuri Suryanarayana
2) Giduthuri Bhagyanadh .... Defendants

To The Defendants:

1) Giduthuri Suryanarayana, S/o Late Ramulu, Hindu, age about 70 years, R/o Door No.11-5-62, Appikonda Street, Bheemunipatnam, Visakhapatnam -531163
2) Giduthuri Bhagyanadh, S/o Suryanarayana, Hindu, age about 40 years, R/o Door No.11-5-62, Appikonda Street, Bheemunipatnam, Visakhapatnam-531163.

SUMMONS

Take notice that the plaintiff has filed the above suit seeking specific performance of agreement of sale dated 06/06/2020 by directing the defendants to execute a regular Registered Sale Deed in favour of the plaintiff or her nominee on receipt of balance sale consideration of Rs. 5,00,000/- by the defendants from the plaintiff in respect of the plaint schedule property and for other reliefs.

As you are intentionally avoiding service of notice, the Honourable Court was pleased to order issuance of summons to you by way of paper publication.

You are hereby summoned to appear before the above mentioned Court on **10-11-2023** at **10:30 A.M.** in person or through an advocate duly instructed to answer all the material questions relating to the above matter or else the matter will be heard and determined in your absence.

"By Order of the Court"

Sd/-**T.PARTHA SARADHI.**, ADVOCATE
M.I.G - I, PLOT-84, SECTOR - 3,M.V.P.COLONY,
VISAKHAPATNAM-530017, Mobile: 9885787734